సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 30, జూలై 2024 పేజీలు - 8

# స్పటిక లింగానికి హారతిస్తున్న పూజారి




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహెూమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# తెరుచుకున్న శ్రీశైలం డ్యామ్ గేట్లు

## సాగర్‌కు పెరుగుతున్న వరద నీటి ప్రవాహం

నాగార్జునసాగర్ మేజర్ న్యూస్ః కృష్ణానది పరివాహక ప్రాంతంలో భారీగా కురుస్తున్న వర్షాలతో పైభాగంలోని ప్రాజెక్టులన్ని నిండుకుండలా మారి ఆయా ప్రాజెక్టుల గేట్లు ఇప్పటికే ఎత్తి దిగువకు నీటిని ఆయా ప్రాజెక్టు అధికారులు విడుదల చేస్తున్నారు. తాజాగా సోమవారం శ్రీశైలం ప్రాజెక్టు మూడు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువన ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటిని అధికారులు విడుదల చేశారు. కాగా శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి 4,69,536 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా ప్రధాన జల విద్యుత్ కేంద్రం, మూడు ట్రస్ట్ గేట్ల ద్వారా సుమారు ఒక లక్ష క్యూసెక్కుల నీటిని దిగువ భాగంలోని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ జలాశయానికి నీటిని విడుదల చేస్తున్నారు. కాగా ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నీటిమట్టం 879.90 అడుగులుగా ఉంది. కాగా శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్లవ 215 టిఎంసీలు కాగా ప్రస్తుతం 179.99 టిఎంసిలుగా నమోదయింది. ఇప్పటికే శ్రీశైలంలోని కుడిగట్టు, ఎడమ గ ట్టుతో పాటు ప్రధాన జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్థిస్థాయిలో ఉత్పాదన చేస్తున్నారు. కాగా ప్రస్తుతం నాగార్జునసాగర్ డ్యాంలో 590 అడుగులకు గాను 512.40 అడుగుల నీటిమట్టం



కొనసాగుతుంది. ఇది 312 టీఎంసీలకు గాను ప్రస్తుతం 135.7816 టీఎంసీలకు సమానంగా ఉంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ జలాశయానికి 55,605 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం శ్రీశైలంలో క్రస్ట్ గేట్ల నుండి వచ్చే వరద నీరు రేపు ఉదయం 6 గంటలకు చేరుకోవచ్చు అని ప్రాజెక్ట్ అధికారులు తెలుపుతున్నారు.

# కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*



శ్రీశైలం ప్రాజెక్టుకు పై నుండి వరద ఉధృతి కొనసాగుతుండడం, రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువలో ఉన్న దృష్ట్యా శ్రీశైలం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, రేడియల్ క్రస్ట్ గేట్లను తెరిచి నీటిని దిగువకు వదులుతున్నందున జిల్లాలోని కృష్ణానది పరివాహన ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కోరారు. శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారుల సమాచారం మేరకు శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ నీటి సామర్థ్యం 215.8070 టిఎంసీలకు గాను, సోమవారం ఉదయం 10 గంటలకు 177.1490 టిఎంసీలకు చేరుకుందని ఇదే సమయానికి పైనుండి ప్రాజెక్టుకు 4,37,680 క్యూసెక్కుల నీరు వస్తున్నదని రిజర్వాయర్ 30వ తేది ఎప్పుడైనా పూర్తిస్థాయికి చేరుకుంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని సోమవారమే శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు శ్రీశైలం ప్రాజెక్ట్ రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు ఆయన తెలిపారు. అందువల్ల నల్గొండ జిల్లాలోని కృష్ణా పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ తిరుగు జలాలు నిలిచే ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక ప్రాంతంలో ఉండే ప్రజలతో పరివాహక ప్రాంత ప్రజలెవ్వరు ఈత కోసం బట్టలు ఉతికేందుకు నదిలోకి వెళ్లవద్దని, అలాగే మత్స్యకారులు చేపలు పట్టేందుకు నదిలోకి వెళ్లకూడదని, పశువులను సైతం నదిలోకి తీసుకు వెళ్లడం, నది దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. నది పరివాహక ప్రాంత మండలాల, గ్రామాల అధికారులందరూ ముందు జాగ్రత్త చర్యగా ప్రజలకు అప్రమత్తం చేయాలని ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని, ఈ విషయమై సంబంధిత గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.

# నేడే చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లతో ఫోన్-ఇన్ కార్యక్రమము



భువనగిరి మేజర్‌న్యూస్ః30.07.2024 మంగళవారం భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లతో ఫోన్-ఇన్ కార్యక్రమములో భాగంగా ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటారని,ఈ సందర్భంగా భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 35 వార్డులకు సంబందించిన ప్రజలు,వార్డులలో ఉన్న సమస్యలను ఫోన్ నెంబర్ 9848307787కు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తెల్పారు.

# పంచాయతీలకు ఇం'ధన' భారం

## వీధుల్లో పేరుకుపోతున్న చెత్త

## నిధులు లేక సతమతం అవుతున్న కార్యదర్శులు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గ్రామ పంచాయతీల్లో పారిశుద్య నిర్వహణ పెనుభారంగా మారుతుంది. ఇం 'ధనం' కొరవడి నెలలో అధిక రోజులు ట్రాక్టర్లు కదలడం లేదు. మేజర్ గ్రామ పంచాయితీలో ఎలాగోలా నెట్టుకొస్తున్న కొత్త, చిన్న గ్రామ పంచాయతీల్లో కనీస అవసరాలకు సైతం నిధులులేక నీరసించపోతున్నారు. అసలే వానాకాలం ఆపై తరుణ వ్యాధులు పొంచి ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోను ట్రాక్టర్లు తిరగత వీధులు చెత్తమయం అవుతున్నాయి. ఇక పారిశుద్య నిర్వహణ వీధిలైట్లు త్రాగునీటి సరఫరా మరమ్మత్తులకు చేతులెత్తేస్తున్నాయి. జిల్లాలో 844 పంచాయితీల్లో పారిశుద్య నిర్వహణకు గత ప్రభుత్వం గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ల కేటాయించింది. జనవరిలో పంచాయతీల పాలకవర్గం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. దీంతో ప్రజలకు ఇబ్బందులు మొదలయ్యాయి. నాలుగేళ్లుగా ట్రాక్టర్లలో సిబ్బంది ఇల్లిల్లు తిరిగి చెత్త సేకరించి డంపిగ్ యార్డుకు తరలించేవారు. దీంతో గ్రామాల్లో పారిశుద్య సమస్య తొలగింది. ట్రాక్టర్ల నిర్వహణకు నిధులు లేకపోవడంతో కార్యదర్శులపై భారం పడింది. కార్యదర్శులు 500,1000 రూపాయల డీజిల్‌ను ట్రాక్టర్‌లో నింపి ఒకటి రెండు రోజులు చెత్త సేకరణ చేసి మిగతా రోజులు మూలన పడేస్తున్నారు. దీంతో వీధుల్లో ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో పారిశుద్యం సమస్య తలెత్తుతుంది. ట్రాక్టర్లకు నెలవారి రుణ వాయిదాలు ఎలాగూ చెల్లించలేకపోతున్నారు. కనీసం డీజిల్ పోసేందుకు చిల్లిగవ్వ కూడా లేదవని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.

*గాదరి సుందరయ్య (ఎంపిడివో) శాలిగౌరారం*

ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే కొంత మేరకు ఉపశమనం లభించే అవకాశం ఉంటుందన్నారు.

# ఐవిఎఫ్ అగ్ర నేతలకు ఆహ్వాన పత్రిక అందించిన డాక్టర్ వంగపల్లి




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : వచ్చేనెల 9వ తారీకున జరగబోయే కాచారం కైలాసపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోని శ్రీశ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ మహెూత్సవానికి రావాల్సిందిగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ నేత గంజి రాజమౌళి గుప్తాకు, ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూర్వ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలకు ఆహ్వాన పత్రికలు అందించారు. దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో దాదాపుగా ప్రతి ఒక్కరు తమ తమ ఉద్యోగ వ్యాపారాలలో నిమగ్నమై ఉంటున్న ఈ కాలంలో కూడా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాల్లో పూజారిగా ఉంటూ పలువురికి భక్తి ప్రవచనాలు బోధిస్తు ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ గా ఉండడం సంతోషకరమని వచ్చే నెల 9వ తారీఖున జరగబోయే శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి లక్ష పుష్పార్చన, బోనాల పండుగ మహెూత్సవానికి మమ్మల్ని ఆహ్వానించడం అమ్మవారు కృపాకటాక్షాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఐ వి ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వివరాలు 8లో

సూర్య



# వినియోగదారులకు అండగా ఉంటా

## – సుదగాని ఉదయ్ కిరణ్



భువనగిరి, మేజర్ న్యూస్ : జాతీయ వినియోగదారుల హక్కుల కమీషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఆలేరు నియోజక వర్గానికి చెందిన సుదగాని ఉదయ్ కిరణ్‌ను నియమిస్తు హైద్రాబాద్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్ అడిటోరియంలో జరిగిన కార్యక్రమములో జాతీయ చైర్మన్ డా॥ఎం.వి.ఎల్ నాగేశ్వరరావు,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా॥నలమాస శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదగా నియామకపు ఉత్తర్వులను సుదగాని ఉదయ్ కిరణ్ అ్దకున్నారు.ఈ సందర్బంగా ఉదయ్ కిరణ్ మాటలాడుతు కొంతమంది స్వార్దపరులు తమ స్వాలాభం కోసం చిన్న పిల్లలు తాగే పాలలో కూడ కల్తి కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అదేవిదంగా ప్రజలకు అందించే ఔషదాలలో కూడ కల్తి జరుగుతుందని తెల్పారు.మరో వైపు కార్పోరేట్ స్దాయిలో హోటల్స్‌లలో, రెస్టారెంట్‌లలో కూడ పాడైపోయిన పదార్దలను తిరి వేడి చేసి వినియోగదారులకు అందిస్తున్నారని తెల్పారు.అందుకు వాటిని అడ్డుకునేందుకే నేషనల్ కన్స్యూమర్ వైట్ కమీషన్ వినియోగదారులకు అండగా ఉంటుందని తెల్పారు.చట్టపరంగా తమకు అందిన హక్కులను అందరం కలసి పోరాడుదాం అని అన్నారు.ఈ కార్యక్రమములో డా॥ఎం.వి.ఆర్ నాగేశ్వర రావు,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా॥నలమాస శ్రీకాంత్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెల్పారు.

# గ్రామస్దాయిలో మేరుగైన సేవలు అందించాలి

## – ఎం.ఎ కృష్ణన్

భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్:గ్రామస్దాయి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో ఇంకా మేరుగైన సేవలను అందించడానికి ఆధ్యయనాలు తోడ్పడుతాయని జిల్లా గ్రామీణ అబివృద్ధి అధికారి ఎం.ఎ కృష్ణన్ తెలిపారు.ఈనెల 29 నుండి ఆగస్టు 2వ తేది వరకు అనగా 5రోజుల పాటు జిల్లాలోని తుర్కపల్లి మండలం ధర్మారం,రాజపేట మండల పరిదిలోని దూది వెంకటాపురం,యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్,మోటకొండూర్ మండల పరిదిలోని వరటూర్ ,రామన్నపేట మండల పరిదిలోని ఇస్కిళ్ల గ్రామాలలో గ్రామానికి ఐదుగురు చోప్పున ఐదు రోజుల పాటు క్షేత్రస్దాయిలో ఆధ్యయనాన్ని కొనసాగిస్తుంది.కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ద్వార అమలు చేయబడుతున్న పలు అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఐదు రోజుల పాటు సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ అధికారులు ఆధ్యయనం చేసారు.గ్రామ పంచాయితీ ,పౌర–కేంద్రీకృత విలువలను పెంపొందించడంపై సామాజిక,గ్రామీణ సమాజ గతిశీతలతను ప్రత్యక్షంగా అర్దం చేసుకోవడం ఇందులో భాగం.గ్రామాలలో నిర్వహించబడుతున్న అబివృద్ధి కార్యకలాపాలు, వివిధ ప్రాసెసింగ్ యూనిట్లను, గ్రామీణాబివృద్ధికి సంబందించిన విధానాలు, కార్యక్రమాలు తెలుసుకోవడం.స్దానిక అవసరాల అబివృద్ధికిన్న అవకాశాలను గుర్తించడం, అంచనా వేయడం, సమర్దవంతమైన కమ్యూనికేషన్,సహకారాన్ని సులభతరం చేయడానికి గ్రామస్దులతో సాన్నిహిత్యం పెంచుకోవడం,గ్రామాల అవసరాలకు అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలు,దానికి కావలసిన వనరులను తెలుసుకోవడం.విభిన్న గ్రామీణ సంస్కృతి,జనాబా,వారి జీవనోపాధుల పట్ల,గ్రామీణ సమాజాలు ఎదుర్కోంటున్న నిజ జీవిత సమస్యలను పరిష్కరించడానికి ,ఆచరణాత్మక దృశ్యాలలో సైద్దాంతిక పరిజ్ఞానాన్ని వర్తింప చేయడానికి కావలసిన వనరులపై దృష్టి పెట్టడడం, గ్రామీణ పాలనపై సమగ్ర దృక్పధాన్ని పెంపొందించడం, కలుపుగోలుతనం,సుస్ధిరత,సమాజ భాగస్వామ్యం సూత్రాలపై ఆచరణ, గ్రామీణ ప్రజలు, భూమిలేని కూలీలకు సంబందించి ఎదుర్కోంటున్న సమస్యలు, ఇబ్బందులను గుర్తించడం. సామాజిక, ఆర్దిక, రాజకీయ కార్యకలాపాలలో మహిళల భాగస్వామ్యస్దాయిని గుర్తించి వివరించడం. ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి,మర్రి చెన్నారెడ్డి మానవ వనురుల అబివృద్ధి సంస్ద అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా భూగర్భ జల శాఖ అధికారి జ్యోతి కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,తదితరులు పాల్గోన్నారు.




# యూనియన్ బ్యాంకుకు పార్కింగ్ లేక తీవ్ర అవస్థలు

## రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్: కొండమల్లేపల్లి పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారి -167 కొండమల్లేపల్లి మీదుగా వెళ్తుంది. పేరుకు రెండు వరుసల రహదారి అయిన స్థానిక చౌరస్తాకు సమీపంలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న యూనియన్ బ్యాంకు ముందు నుండి వాహన రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోడ్డు ఇరుకుగా ఉండడంతో రోడ్డుపై వాహనాలు సాఫీగా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. యూనియన్ బ్యాంక్‌కు పార్కింగ్ స్థలం లేకపోవడంతో బ్యాంకుకు వచ్చే ఖతాదారాలు రోడ్డు మీదే వాహనాలను అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు. రాకపోకలకు నో పార్కింగ్‌లో నిలిపే వాహనాలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని అంతే కాకుండా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎన్నోసార్లు అధికారులకు కంప్లెంట్ ఇచ్చినప్పటికీ సమస్య అలాగే ఉంది. ఇప్పటికయిన సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

# పెంచికల్ దిన్నె గ్రామానికి తరచు కరెంటుకు అంతరాయం

## కొత్త కరెంట్ స్తంభాలు వెయ్యాలి

## కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు అమర్చాలి





నేరేడుచర్ల మేజర్ మేజర్ న్యూస్: నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో గత కొంతకాలంగా సింగిల్ ఫేస్ విద్యుత్ 25 కుండలు ట్రిప్ అవుతూ తరచు కరెంటుకు అంతరాయం జరుగుతండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన భార్గవ్ సైదులు ఫోన్ సంభాషణ చొరవతో ఎలక్ట్రిసిటి డిపార్మెంట్ ఏఈ శ్రీనివాసులు గ్రామ లైన్మెన్ మదార్‌లు తక్షణమే స్పందించి సోమవారం గ్రామంలో మేజర్ ట్రాన్స్‌ఫారంను, వివిధ వీధులలో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లను పరిశీలించారు. భార్గవ్ సైదులు, పెరుగు నాగరాజు, కోడి రెక్క పవన్, పసుపులేటి నరసింహారావులు మాట్లాడుతూ గ్రామంలో సింగిల్ ఫేస్ విద్యుత్ 25 కుండలు ఆరు అవసరం పడతాయని గ్రామంలోని పలు వీధులలో సింగిల్ ఫేస్ 25 కుండలను ప్రతి మినీ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రెండు అమర్చితే సమస్య పరిష్కారం అవుతుందని అదేవిధంగా గ్రామంలో పాతబడిన కరెంట్ స్తంభాలు డ్యామేజ్ అయి విరగే ప్రమాదకరంగా ఉందని చెప్పారు. నూతనంగా 10 కరెంటు స్తంభాలు నిర్మించాలని నేరేడుచర్ల మండల ఎలక్ట్రిసిటీ డిపార్మెంట్ ఏఈ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సమస్యపై అధికారులకు తెలియజేసి సకాలంలో సమస్యలు పరిష్కరిస్తామని నేరేడుచర్ల మండల ఏఈ శ్రీనివాసులు తెలిపారు. గ్రామంలో విద్యుత్ మైనర్ సమస్యలను తీర్చి ప్రస్తుతానికి కరెంటు సరఫరాను అందజేశారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకులు సేవా నాయక్ జన్మదిన వేడుకలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని కొండ మల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మన కార్యాలయం – మనందరి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ సేవా నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని వారు రాజకీయాలలో రాణిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచే విధంగా తమ ఆలోచనలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటిసి జగన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అండుగుల లింగయ్య, మాడ్గుల యాదగిరి, చండూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉరసర్పంచ్ మంగ్యా నాయక్, తుకారం నాయక్, వషిరాం నాయక్, ఖదీర్, సేవా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా ఇంఛార్జీ ఊర రామకృష్ణ, పోలేపల్లి ఉదయ్ కుమార్ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద ధర్మదీక్ష కార్యక్రమం విజయవంతం చేయాలనా ఈ రోజు ఛలో ఢిల్లీ ధర్మదీక్ష నిరసన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలేపల్లి ఉదయ్ కుమార్, పోకల రవికుమార్ ఊర రామకృష్ణ, గూడపూరి శ్రీనివాస్, మంద శ్రీనివాస్, దైద రవికుమార్, సైదులు, అక్కినపల్లి సైదులు, ఇరుగు మధు, శేఖర్ బొంగ్గరాల పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల చేస్తున్న సందర్భంగా

# కృష్ణమ్మకి ప్రత్యేక పూజలు

నేరే డుచర్ల మేజర్ న్యూస్: నేరేడుచర్ల పట్టణంలో గల శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేస్తున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం ద్వారా నీరు రావడం వల్ల సాగర్ ఆయకట్టు ద్వారా సాగుచేస్తున్న రైతులు తమ పొలాలను పండించడానికి సిద్దం చేస్తున్నారని, రైతుల అందరి పొలాలు సమృద్ధిగా పండాలని బిజెపి పట్టణ నాయకులు స్థానిక నేరేడుచర్ల శివాలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల బిజెపి మండల అధ్యక్షులు ప్రార్ధన బోయిన విజయ్ కుమార్, బూత్ అధ్యక్షులు ఏమిరెడ్డి శంకర్ రె డ్డి, బైరెడ్డి భక్కిరెడ్డి, యూత్ అధ్యక్షులు కాల్వ సైదులు, దేవి రెడ్డి నాగిరెడ్డి, సురేష్, సైదులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



తుంగతుర్తి, మేజర్ న్యూస్ : విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన కొల్లూరి సోమ నరసయ్య ఎద్దు ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని తన వ్యవసాయ బావి వద్ద మేత వేయడానికి వెళ్లింది. ఈ క్రమంలో అక్కడ కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లు ఎద్దుకు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందింది. సుమారు ఎద్దు విలువ 90 వేల రూపాయలు ఉంటుందని చెప్పాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న రైతు సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించాడు. ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని సోమ నరసయ్య అధికారులను కోరాడు.

# మహిళ దగ్గర పర్సు దొంగతనం చేస్తూ పట్టుబడ్డ దొంగ రిమాండ్



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల పట్టణంలో మహిళా వద్ద నుండి పరుసు దొంగతనం చేసిన సంఘటనలో మల్కాజిగిరి జిల్లాకు చెందిన సంపంగి రవి తండ్రి చెన్నయ్య వయసు 28 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి కూలి నివాసం మేడిపల్లి మండల మల్యాజిగిరి జిల్లాకు చెందిన దొంగని పట్టుబడి చేసి అతని వద్ద నుంచి దొంగలించబడిన సొత్తుని స్వాధీనం చేసుకొని అతని నేర చరిత్ర పరిశీలించగా 11 కేసులలో అనేక పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినట్టుగా నేరేడుచర్ల ఎస్సై రవీందర్ తెలిపారు. అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్టుగా తెలిపారు.

# జీవో నెంబర్ 2ను రద్దు చేయాలి

## డిటియు రాష్ట్ర అధ్యక్షులు లింగమల్లు

నాగారం మేజర్ న్యూస్: జీవో నెంబర్ 2ను రద్దు చేయాలని ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాక లింగమల్లు యాదవ్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 317 జీవో పై వేసిన క్యాబినెట్ కమిటీ నిర్ణయాలను అనుసరిస్తూ టీచర్స్ ద్వారా స్వీకరించిన ప్రతి అప్పీల్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని కోరారు. అన్ని పాఠశాలల్లో స్కావెంజర్ నియమించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. విద్యారంగానికి బడ్జెట్లో 7% కేటాయించాలని వాటిని సవరిస్తూ 20 నుంచి 25% బడ్జెటున్ కేటాయించాలని అన్నారు. సుదీర్ఘకాలంగా పరిష్కారం కాకుండా ఉన్న కామన్ సర్వీస్ రూల్స్‌ను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఉపేందర్, రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కోశాధికారి జనార్ధన్ కార్యదర్శి సాంబయ్య శంకర్ కార్యవర్గ సభ్యులు బాబు సుధాకర్, నాగ య్య శ్రీనివాసులు సురేష్ సాయినాథ్ సైదులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కే.ఎచ్.ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్:కే.ఎచ్.ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల కార్యలయంలో మండల బీఆర్ఎస్వీ అధ్యక్షులు చుంచు నాగరాజు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంచి,జన్మదిన శుభాకాంక్షలు తెల్పారు.రాబోయో రోజులలో ఫౌండేషన్ ద్వార అనేక సేవ కార్యక్రమాలను నిర్వహించాలని,భగంతుడు నిండు నూరెళ్ళు జీవించుటకు దీవెనలు ఇవ్వాలని కొరుకున్నట్టు తెల్పారు. ఈ జన్మదిన వేడుకలలో మండల సెక్రటరీ గజ్జెల్లి మహేష్,ఆలేరు నియోజకవర్గ ప్రదాన కార్యదర్శులు నాతి మల్లిఖార్జున్ గౌడ్,గట్టు విశాల్,ఆలేరు నియోజక వర్గ యూత్ ప్రదాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్,కదిరె నవీన్,మల్ల క్రాంతి,బండ క్రిష్ణ పాల్గోన్నారు.

# యువత డ్రగ్స్‌కు, గంజాయికి బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

## – ఏసీపీ రవి కిరణ్ రెడ్డి




భువనగిరి మేజర్‌న్యూస్:"డ్రగ్స్ వద్దు-మన ఆరోగ్యమే ముద్దు"అనే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమమును డివైఎఫ్ఐ ఆద్వర్యంలో భువనగిరి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాటలాడుతు అనేక మంది విద్యార్థులు ,యువత గంజాయికి,డ్రగ్స్‌కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్‌ను నాశనం చేసుకుని ఉన్నత చదువులకు ,ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారంగా మారుతున్నారని తెల్పారు. డ్రగ్స్ తీసుకోవడం వలన ఆరోగ్యాలు పాడుకావడంతో పాటు ,వారి కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారని తెల్పారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ డ్రగ్స్ గంజాయి కదలికలు కనిపించిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని తెల్పారు. డివైఎఫ్ఐ చేసే ఈ కార్యక్రమమునకు తాము ఎప్పుడు అండగా ఉంటామని తెల్పారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో ప్రజలకు ,యువతకు,పిల్లలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెల్పారు. అనంతరం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాటలాడుతు జిల్లా వ్యాప్తంగా యువత డ్రగ్స్,గంజాయి తీసుకుని ,వాటికి బానిసలుగా మారుతున్నారని,గ్రామాలలో ప్రమాదకర వాతవారణాన్ని తీసుకు వస్తున్నారని తెల్పారు. ఎప్పటికప్పుడు పోలీస్ యంత్రాంగం డ్రగ్స్,గంజాయి పై నిఘా పెట్టి,జిల్లాను డ్రగ్స్,గంజాయి రహీత జిల్లాగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎండి సలీం,రియాజ్,తరుణ్,సాహిద్ పాల్గోన్నారు.

# 12 మంది పేకాట రాయళ్ల అరెస్టు

## 11 సెల్ ఫోన్లు, 68,000 వేలనగదు స్వాధీనం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని గోపిరెడ్డినగర్ నందు నారాయణరెడ్డి ఇంట్లో ప్రభుత్వ నిషేదిత పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా నిషేదిత పేకాట ఆడుతున్న మొత్తం 12 మందిని అదుపు లోకి తీసుకున్నట్లు పట్టణ సీఐ రాము తెలిపారు. వారి వద్ద నుండి రూ.68,430 రూపాయల నగదు, 11 మొబైల్ ఫోన్ లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా లాభాపేక్ష కోసం పేకాట కు అనుమతించిన ఇంటి యజమాని నారాయణ రెడ్డి పై కూడా క్రిమినల్ కేసు నమోదు చేసి అందరిని కోదాడ టౌన్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లుగా కోదాడ పట్టణ సిఐ రాము తెలిపినారు.

# రెడ్‌క్రాస్‌కు కేటాయించిన స్థలాన్ని అప్పగించాలి

## – జి.లక్ష్మీ నరసింహ రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్:భువనగిరి పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో రెడ్‌క్రాస్ భవనంనకు స్థలం కేటాయించడం జరిగినదని,దానిని తమకు అప్పగించాలని కోరుతు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాటలాడుతు అట్టి స్థలంను త్వరగా కేటాయించినట్లైతే అందులో నూతన భవన నిర్మాణం చేపడుతామని,ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెల్పారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కమీటి సభ్యులు ఆర్.మహేందర్ రెడ్డి,డివిజన్ కమీటి చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి,జిల్లా కమీటి కోశాధికారి డి.అంజయ్య, జిల్లా కమీటి డైరెక్టర్లు శేక్ హమీద్ పాష,ఎస్.ఎన్ చారి.ప్రభాకర్‌రెడ్డి,ఖలీల్,శ్రీనివాస్ రెడ్డి, మచ్చేందర్ పాల్గోన్నారు.

# ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్న చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్‌న్యూస్:"మన వార్డు-మన చైర్మన్"మరియు "డయల్ యువర్ చైర్మన్ "కార్యక్రమాలను గత కోన్ని రోజుల నుండి భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు చెపట్టిన కార్యక్రమాలలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను సోమవారం నుండి భువనగిరి పట్టణంలోని 15,28,30 వార్డులలో సిసి రోడ్లు,డ్రైన్ నిర్వహణ పనుల నిమిత్తం 20లక్షలు,జనరల్ ఫండ్ నిధుల నుండి కేటాయించి పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ పోతంశెట్టి మాటలాడుతు భువనగిరి పట్టణంలోని సమస్యలను ఒక్కోక్కటిగా తీర్చుతానని తెల్పారు. ప్రజా సమస్యలను తీర్చడంలో కాంగ్రేస్ పార్టీ ముందుంటుందని తెల్పారు. అనంతరం మాజీ కౌన్సిలర్,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ ఆద్వర్యంలో మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఆపాచి-160 సీసీ బైక్‌ను ప్రారంబించిన చైర్మన్



భువనగిరి మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద గల శ్రీ ఎల్.వి టీవిఎస్ షోరూం లో నూతనంగా లాంచ్ అయిన ఆపాచి-160 సీసీ బైక్‌ను భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్ల చేతుల మీదగా ప్రారంబించారు. ఈ సందర్భంగా మాటలాడుతు ఈ నూతన బైక్ మద్యతరగతి వారికి కూడ ధరలు అందుబాటులో ఉన్నాయని తెల్పారు. ఈ కార్యక్రమములో వార్డు కౌన్సిలర్ కైరంకొండ వెంకటేశ్,జిట్ట వేణు,ఎనబోయిన అంజనేయులు,రచ్చ శ్రీను, పాండు,ఎల్‌వి మోటర్స్ ఎండి యాజన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,సత్యం, త్యాగరాజు,రాజు తదితరులు పాల్గోన్నారు.

సూర్య



# హరీష్ రావు వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

### జాతీయ అధ్యక్షులు గండి చెర్వు వెంకన్న గౌడ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండి చెర్వు వెంకన్న గౌడ్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని తృణపాయంగా వదిలేసి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసిన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్రం గుండె చప్పుడు రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అగ్గిపెట్టే దొరకని మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తక్షణమే మంత్రికి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో రాష్ట్రంలో తిరగకుండా అడ్డుకుంటామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్ హెచ్చరించారు. స్థానిక పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల కోసం తపించే వ్యక్తి, ఎంతో మంది పేద విద్యార్థులను తన స్వంత డబ్బుతో చదివిస్తూ, ఎంతో మంది పేద ప్రజలకి వైద్య ఖర్చులు భరిస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసి, తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా మంత్రి పదవిని స్వీకరించనని శపదం చేసిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అయితే, మలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని తృణపాయంగా త్యాగం చేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చాకే మళ్ళీ మంత్రి పదవిని స్వీకరించిన గొప్ప నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి అని, అలాంటి మంచి వ్యక్తిని తెలంగాణ ఉద్యమ సమయంలో బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు సంపాదించుకొని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక భారీ అవినీతి చేసి లక్ష కోట్లు సంపాదించిన వ్యక్తి, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలకి కారణమైన, శ్రీకాంతాచారి చావుకి కారణమైన, అగ్గిపెట్టే దొరకని మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అనడం సిగ్గు చేటు అని అన్నారు. తిరుమలకి ఆ ఏడు కొండల వెంకన్న ఎలాగో, ఈ నల్లగొండ జిల్లాకు తెలంగాణ రాష్టానికి ఈ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అలాగే అని అన్నారు..వెంటనే మంత్రి వెంకట్ రెడ్డికి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిన్ను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరేటి మల్లేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూరి శంకర్, పుట్ట రాకేష్ ముదిరాజ్, నకిరేకంటి అజయ్, దేవేందర్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



నాగారం మేజర్ న్యూస్ః నాగారం మండల పరిధిలోని వర్ధమానకోట గ్రామానికి చెందిన రాపోలు లాలు ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం దశదినకర్మ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు ద్వారా మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడోజు ఆంజనేయులు ఆకుల సాయిలు గంట మహంకాళి పోతులూరి చారి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోని పాలకులు

### ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు




కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా ఏఐటీయూసీ విస్తృత కౌన్సిల్ సమావేశం కోదాడ ఏఐటీయుసీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర తప్పనిసరిగా ఉండాలని స్వాతంత్రానికి పూర్వమే 1923 ప్రమాద బీమా చట్టాన్ని ప్రావిడెంట్ ఫండ్ కనీస వేతన చట్టాలను ఆనాడే సాధించుకున్నామని, స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తిగా వస్తున్నప్పటికీ కార్మికుల సంక్షేమం గురించి కానీ వారి బాగోగుల గురించి గానీ నాటి, నేటి పాలకులు పట్టించుకున్న పాపానము లేరని,కేంద్రంలో నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక కుటుంబాల ఆత్మహత్యలకు ప్రధాని నరేంద్ర మోడీని కారణం అవుతున్నారని విమర్శించారు. కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా,కార్మిక సమస్యల పరిష్కరించడంలో విఫలమైందని, దేశంలో ఏ వర్గ ప్రజలు సుఖసంతోషాలతో లేరని ఇలాంటి మతోన్మాద బీజేపీని తరిమి తరిమి కొట్టాలని, రానున్న రోజుల్లో గేరీల్ల పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలనిఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలో ఆరు పథకాల హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అవుతుందని, పోరాటా లే శరణ్య మార్గమని, వాటి ద్వారానే మన హక్కులు సాధించుకోవాలని ఆయన కార్మికుల కు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, జిల్లా గౌరవ సలహాదారులు పోతురాజు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎస్.కె.లతీఫ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గుగులోతు రాజారాం, సహాయ కార్యదర్శులు టి.సుధాకర్ రెడ్డి, జీవి రాజు, కోశాధికారి ఎస్ రాఘవరెడ్డి, నిమ్మల ప్రభాకర్, జెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదుకుంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలను అనారోగ్య సమయాలలో ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొనపూరి చంద్రయ్యకు 45,000 రూపాయలు, దంతూరి చంద్రమ్మకు 55,500 రూపాయలను సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేరద పక్షపాతి అని, సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాలోజు రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోద అచ్చయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కాటం గణేష్, రాపోలు ఎల్లయ్య బొడిగె యాదయ్య లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



వలిగొండ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో అనారోగ్యంతో సోమవారం నర్సయ్య మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన తల్లిదండ్రులు కీ.శే॥ పైళ్ల సత్యనారాయణ రెడ్డి - రమణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు పైళ్ల వెకంట్ రెడ్డి - శాలిని దంపతులు 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి, నాయకులు చెరుకు శివయ్య, పాల సంఘం చైర్మన్ తుమ్మల సత్యనారాయణ రెడ్డి, వరకాంతం రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోలేపల్లి స్వామి, ఈతాప రాములు, పగిడిమర్రి దాశరథ, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పోరాటాల ఫలితమే కార్మికుల వేతనాలు పెరిగాయి

### - ఎండి ఇమ్రాన్




భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులకు జీవో నెంబర్.60ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతు ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్,సెక్యూరిటీ గార్డ్స్, పేషంట్ కేక్ కార్మికుల ఆద్వర్యంలో ఉదయం నుండి సమ్మె కార్యక్రమమును నిర్వహించారు.వీరి సమ్మెకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాఆములు మద్దతు లెత్పారు.ఈ సందర్భంగా మాటలాడుతు 2022 జూన్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్.60 ప్రకారం వేతనాలు చేల్లిస్తున్నారని కాని భువనగిరి ఆసుపత్రిలో చని చేస్తున్న కార్మికులకు చెల్లించడం లేదు అని తెల్పారు.ఆసుపత్రి సూపరిండెంటెంట్‌కి ఎన్ని సార్లు తీసుకుపోయిన లాభంలేదు అని అందుకే కార్మికులు సమ్మెకు పోవాల్పి వచ్చినదని తెల్పారు.కార్మికులకు తమ పార్టీ అండగా ఉంటామని తెల్పారు.అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ మాటలాడుతు ఈ కార్మికులు ఏఐటీయూసీ ఆద్వర్యంలో సమస్య పరిష్కారం అయ్యేటంత వరకు సమ్మె నిర్వహిస్తామని తెల్పారు.ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి ఏవో మసూద్,టీవీటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ శ్రీనివాస్, ఇమ్రాన్, కార్మికులతో కలసి చర్చలు జరపడం జరిగినది.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాటలాడుతు కార్మికుల వేతనాలు రూ॥10వేల 500లకు పెంచుతామని,3 నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లిస్తామని, ఈఎస్ఐ,పిఎఫ్ సక్రమముగా చెల్లిస్తామని,3 షిఫ్టల విదానాన్ని అమలు చేస్తాని, వేతనాలు ప్రతి నెల 5వ తేదిలోపల చెల్లిస్తామని వారి మధ్య ఒప్పందం కుదిరినట్టు తెల్పారు.ఈ కార్యక్రమములో ఏఐవైఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి పెరబోయిన మహేందర్ సమ్మెకు మద్దతు తెల్పారు.

# మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌కు అభినందనలు

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల నూతన ఎస్ఐ గా ఉద్యోగ భాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ను బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులుపచ్చిపాల వేణు యాదవ్ అభినందించారు.మండలం లో శాంతి భద్రతల రక్షణ కు కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమం లో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాలరామకృష్ణ యాదవ్,,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ ,మల్లేషం ఉన్నారు.

### మునుగోడు మండలంలో

# రెండు గ్రామాలకు మీ సేవ కేంద్రాలు

**- గ్రామ మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో నిర్వహణ**

**- ఆగస్టు 15న ప్రారంభిస్తాం**

**ఎపిఎం డి.మైసేశ్వరరావు**

మునుగోడు, మేజర్‌న్యూస్ : స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు అందుబాటులో మీ సేవ కేంద్రాలకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని చోట్ల శ్రీ శక్తి క్యాంటీన్ల ఏర్పాటును మహిళా సంఘాలకు అప్పగించినది. దీంతో ప్రతి గ్రామంలో మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వాటి నిర్వాహణను మహిళా సంఘాలకు కేటాయించింది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల రుణాన్ని కూడా ఇవ్వాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ మీ సేవ కేంద్రాలకు సొంత గ్రామంలో స్థానికంగా ఉండి, మహిళా స్వయం సహాయక గ్రూపులో సభ్యురాలుగా ఉన్న వారు అదేవిధంగా వారు ఇంటర్మీడియట్ పూర్తి చేసినవారు, ఆ మహిళ ఉన్న సంఘం ఏలాంటి బాకి లేకుండా రెగ్యులర్ లోన్ కట్టే వారికి మాత్రమే మీసేవ కేంద్రాల ఆపరేటర్లుగా అర్హులని ప్రభుత్వం నిర్ణయించింది. ఇట్టి విషయంపై మునుగోడు ఐకెపి ఏపీఎం దాసరి మైసేశ్వరరావు ను వివరణ అడుగగా మునుగోడు మండలానికి మొదటి విడతగా చోల్లేడు, పలివెల గ్రామాల మహిళా సంఘాలకు మంజూరు వచ్చాయి అని తెలిపారు. మీ సేవ కేంద్రాల సేవలను మరింత సులభంగా, వేగంగా మార్పుల చేర్పుల కోసం మండల కేంద్రాలకు వెళ్లకుండా ఇంటర్ పాస్ అయిన మహిళలకు మీసేవ ఆపరేటర్లుగా ఎంపిక చేసి వారికి నేలపాటు శిక్షణ ఇచ్చి ఆగస్టు 15 న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మీ సేవ కేంద్రాలను గ్రామపంచాయతీ, అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాల ఇతర భవనాలు ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలకు మంజూరైన మీ సేవ కేంద్రాల ఆపరేటర్లను ఎంపిక చేసే విషయం మండల మహిళా సమాఖ్య, ఐకెపి అధికారులు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు అనారోగ్య కారణాల వలన సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా అట్టి లబ్ధిదారులకు మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ఆరేళ్ల సైదులు, సాగర్ల లింగ స్వామీ, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి, దుబ్బ ప్రభాకర్, జిట్టగోని సైదులు, దుబ్బ రవి, పందుల ఉదయ్, మునుగోటీ సాయి, బెల్లి పూర్ణ చందర్, ఈద, పవన్, ఇటుకులపాటి మధు, ప్రేమ్ నగర్, కే.సాగర్, వరికుప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

**తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చల కూరి నాగరాజు**



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని వచ్చే నెల ఆరుమ చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకురి నాగరాజు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేపడతామని చెప్పి నేటికీ పది సంవత్సరాలు గడుస్తున్నా చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు వరంగల్ సభలో వర్గీకరణకు అనుకూలంగా మద్దతు తెలిపినందున కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంటులో పోరాటం చేయాలన్నారు. రెండు జాతీయ పార్టీలు మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని మాదిగ, మాదిగ ఉపకలాలు గమనిస్తున్నారని, వర్గీకరణ పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోకపోతే మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఢిల్లీలో జరిగే దీక్షకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి పోలంపల్లి శ్రీను,సీనియర్ నాయకులు గంధం రంగయ్య, కంపాటి శ్రీను, చీమ శ్రీను, సిద్దెల రాంబాబు, పోలంపల్లి రామారావు, లాజర్,మంద. రాజు మాతంగి నరేష్, కర్ల శాంతయ్య, కందుల రఘు, పగిడిమర్రి గోపి, బచ్చలకూరి రవి, షంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెస్ ఛార్జీలు పెంచాలి

**పాలడుగు నాగార్జున**



నల్గొండ టౌన్, మేజర్ న్యూస్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు 2500 రూపాయలకు పెంచాలని, ప్యాకేట్ మనీ 1500 రూపాయలు ఇవ్వాలని, జిల్లావ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్ సమస్యల పైన అధ్యయన యాత్రలు నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగర్జున తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సి బాలిక ఎ,బి హాస్టల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సమస్యలపై అధ్య యనం చేయడం జరిగింది. ఈ సందర్భంగ పాలడుగు నాగార్జున మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ప్యాకెట్ మనీ డబ్బులు వెంటనే ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న మెనూను సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు సరైన పోషకాహారాన్ని అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోమల నివారణకు దోమ తెరలు, కిటికీలకు జాలీలు లేకపోవడంతో దోమలు విపరీతంగా కుడుతున్నాయని విద్యార్దులు సర్వేలో వాపోయారు. అన్నిమెటీరియల్స్‌ను, ఆట వస్తువులను వెంటనే ప్రభుత్వం అందించాలన్నారు. హాస్టల్లో ఉదయం పూట పెట్టాల్సిన టిఫిన్ ప్రతిరోజు రైస్, కిచిడీ, మాత్రమే పెడుతున్నారని, కనీసం ఇడ్లీ, పూరి, వడ వంటి టిఫిన్లకు విద్యార్థులు నోచుకోవట్లేదని విమర్శించారు. విద్యార్థులకు సన్న బియ్యం వండటం లేదని, నాసి రకమైన బియ్యంతో ముద్దగా మారుతుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేకపోవడంతో చదువులపై దాని ప్రభావం పడుతుందన్నారు. సంవత్సరాల కొద్దీ ఇన్వర్టర్లు కరాబ్ అయితే రిపేరు చేయించే పరిస్థితి లేదని ఎంతటి వివక్ష విడనాడాలని కోరారు జిల్లా కలెక్టర్ ఇన్వర్టర్‌లపై శ్రద్ధ పెట్టి వెంటనే బాగు చేయించాలన్నారు. హాస్టల్ సమస్యలన్నీటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపుదలకు తక్షణమే బడ్జెట్ కేటాయించాలన్నారు. హాస్టల్‌కు ప్రభుత్వ వైద్యాధికారులు నెలకోసారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ సమస్యల సాధనకై జిల్లావ్యాప్తంగా సర్వేలు చేసి భవిష్యత్ కార్యాచరణ, దశల వారిగా పోరాటాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ ఉపాధ్యక్షులు బొల్లు రవీందర్‌తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు విశ్లేషకులు ఐక్య రాజ్య సమితి ఆవాహనం

**వెంకటరమణ రావు**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 2024 సెప్టెంబర్ 22,23 తేదీలలో... ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యాలయం అమెరికా దేశంలోని న్యూయార్క్ నగరంలో నిర్వహిస్తు న్న సుమిత్ ఆఫ్ ద ఫ్యూచర్ అంతర్జాతీయ సైబర్ నేరాలపై చట్టాల గురించి... "సమ్మిట్ ఆఫ్ ద ఫ్యూచర్" కాన్ఫరెన్స్‌లో పాల్గొనుటకు నల్లగొండ వాసి.. ప్రముఖ సైబర్ నేరాల విశ్లేషకులు ఐక్యరాజ్యసమితి ఎకాడమిక్ కౌన్సిల్ సభ్యులు.. ఆదోని వెంకట రమణారావుని స్పెషల్ అక్రెడేషన్ ద్వారా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాల యం ద్వారా ఆహ్వానించబడ్డారు. వీరు సైబర్ నేరాల చట్టాలపై.. తమ విలువైన సలహాలు, సూచనలు కాన్ఫరెన్స్‌లో అందజేస్తారు. వీరికి స్పెషల్ అక్రెడేష న్ ద్వారా ఆహ్వానించబడ్డారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ శాసనస భ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, వెంకటరమణారావుకి అభినందనలు తెలియజేస్తూ.. నల్లగొండ వాసికి ఇలాంటి అత్యున్నతమైన అవకాశం లభించడం గర్వకారణమన్నారు. నాయకులు, అధికారులు, స్నేహితులు వెంకట్ ఆదోనికి తమ అభినందనలు తెలియచేసారు.

# జహంగీర్ గోల్డ్ ప్రెస్ ఆయిల్స్ అండ్ నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రారంభోత్సవం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో జహంగీర్ కోల్డ్ ప్లస్ ఆయిల్స్ అండ్ నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్ నూనె మిల్లును ప్రారంభోత్సవం చేశారు. కురుమెడు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. నూనె మిల్లు యజమాని మహమ్మద్ గౌస్ వారి కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, ఆర్కే రామకృష్ణ, ఈశ్వరప్ప, సోమప్ప, మునుకుంట్ల వెంకటరెడ్డి, ఈరేటీ బ్రహ్మం, గౌస్ బంధువులు, జహింగీర్, మధార్, నిరంజన్, అజీమ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రోప్రైటర్ మహమ్మద్. గౌస్ మాట్లాడుతూ మా దగ్గర అన్ని రకాల స్వచ్ఛమైన ఫిల్టర్ వొంట నూనెలు లభిస్తాయని ఆయన తెలిపారు. పల్లి, సన్‌ఫ్లవర్, ఆవాలు, కుసుమ, నువ్వులు, కొబ్బరి సంబంధించిన ధాన్యాలు ఉంటే నూనె పట్టించుకోవచ్చని వారు తెలిపారు. కురుమేడు పరిసర గ్రామాల ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని గౌస్ కోరారు.

# రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**శ్రీ రాజరాజేశ్వరికి ప్రత్యేక అలంకరణ**



చింతపల్లి, మేజర్‌న్యూస్ : సోమవారం, ఆషాఢ మాసము సందర్భంగా మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం రాజరాజేశ్వరి తల్లి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులు గోమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి శ్రీకాంత్ శర్మ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రమోషన్లలో రోస్టర్ నిబంధనలను విస్మరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### ఎస్జీటీ టీచర్ బూర శ్రీనివాస్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రోస్టర్ పద్ధతిలో ఇంగ్లీష్ సబ్జెక్టులో తనకు దక్కాల్సిన స్కూల్ అసిస్టెంట్ పదోన్నతిని అడ్డుకున్న హైదరాబాద్ జిల్లా విద్యాధికారి ఆర్ రోహిణి, కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నరసింహారెడ్డి లపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చర్యలు తీసుకోవాలని వికలాంగుడు,ఎస్జీటీ టీచర్ బూర శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసిఫ్ నగర్ మండలం , మంగారు బస్తీలోని సీసీ నగర్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో ఎస్జిటి టీచర్ గా పనిచేస్తున్న తనకు తొమ్మిదేళ్లుగా ప్రమోషన్ దక్కలేదని ఆవేదన చెందారు. ప్రస్తుత పదోన్నతులలో రోస్టర్ పద్ధతిలో ఆర్థోపెడిక్ హ్యాండీక్యాప్, పోస్టర్ 56 లో తనకు ఇంగ్లీష్ సబ్జెక్టులో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి రావాలని తెలిపారు. కానీ విద్యాధికారి రోహిణి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డిలు కూడపలుక్కొని రోస్టర్ లో లేని ఎస్టీ అభ్యర్థులను తన ముందు తెచ్చిపెట్టి తనకు ప్రమోషన్ దక్కకుండా చేశారని వాపోయారు. తనకు హైకోర్టు డబ్ల్యూ పి 17251/2014 లో తదుపరి పదోన్నతులలో వికలాంగుల కోటాలో తనకు పదోన్నతి కల్పించాలని ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సైతం అధికారులు అతిక్రమించి తనకు పదోన్నతి దక్కకుండా అడ్డుకున్నట్లు తెలిపారు. దీనిపై ప్రిన్సిపల్ సెక్రెటరీ శాంతా కుమారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విచారణ జరిపించి తనకు అన్యాయం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## హిమాయత్ నగర్ బోనాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ముఖ్యమంత్రి సోదరుడు ఏ. కృష్ణారెడ్డి

### సీనియర్ నాయకులు రామన్ గౌడ్ ఆహ్వానం మేరకు సందర్శన

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నగరంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల వేడుకల్లో భాగంగా హిమాయత్ నగర్ బోనాలు వేడుకల్లో సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కృాఎష్ణారెడ్డి పాల్గొని భక్తులలో ఉత్సాహాన్ని నింపారు. డివిజన్లోని విటల్వాడి, నారాయణగూడ ప్రాంతాల్లో ఉన్న గుడులను సందర్శించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ డివిజన్ నాయకులను, పెద్దలను పరిచయం చేశారు. వారు కృాఎష్ణారెడ్డిని శాలువతో సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. పలువురు ఆయనతో ఫోటోలను తీసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణగూడ తో తనకున్న అనుబంధాన్ని కృాఎష్ణారెడ్డి సీనియర్ నాయకులు రామన్ గౌడ్ తో పంచుకున్నారు. డివిజన్ ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని , ఆరోగ్యం, సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో ప్రియరాజ్, జైపాల్, సూరజ్, శేఖర్ యాదవ్, మహేష్, సాయి, జాకి ,రణధీర్ ,వేణుగోపాల్ యాదవ్, అనీష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ జిల్లా రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లు /గిర్దావర్లను బదిలీచేసిన హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని నాంపల్లి మండల కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న హాజీరా పర్వీన్ను,చార్మినార్ మండల కార్యాలయానికి,హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ పోస్టింగ్ కేటాయింపునుంచి, చార్మినార్ మండల కార్యాలయంలో డిప్యూటేషన్మీద పనిచేస్తున్న ఈ. సాయి కిరణ్ను, బహదూర్పురా మండల కార్యాలయానికి ,హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్లో పనిచేస్తున్న డి. పార్వతిని,నాంపల్లి మండల కార్యాలయానికి, హైదరాబాద్ స్పెషల్ ఎగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ కార్యాలయంలో పనిచేస్తున్న డి. నాగరాజ్ను,గోల్కొండ మండల కార్యాలయానికి, హైదరాబాద్ ఈ.ఓ.కార్యాలయంలో పనిచేస్తున్న పి. సునీల్కుమార్ను ,తిరుమల గిరి మండల కార్యాలయానికి,హైదరాబాద్ కలెక్టరేట్లో పనిచేస్తున్న జి. పవన్కుమార్ను, సైదాబాద్ మండల కార్యాలయానికి,హిమాయత్నగర్ మండల కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్. సుధీర్ను,అమీర్పేట్ మండల కార్యాలయానికి,ముషీరాబాద్ మండలం పోస్టింగ్ కేటాయింపునుంచి డిప్యూటేషన్మీద ఐ.టి. మినిస్టర్ పేషిలో పనిచేస్తున్న పి. గోపాలకృష్ణను,మారెడ్పల్లి మండల కార్యాలయానికి ,హైదరాబాద్(జిహెచ్ఎంసి)ఎస్.డి.సి. ఎల్.ఎ.లో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న ఎన్.ఎ. సతీష్కుమార్ను,సికింద్రాబాద్ మండల కార్యాలయానికి, హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్లో పనిచేస్తున్న ఎం. అశోక్కుమార్ను,ఖైరతాబాద్ మండల కార్యాలయానికి,ఖైరతాబాద్ మండల పోస్టింగ్పై సికింద్రాబాద్ ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటేషన్మీద పనిచేస్తున్న నసీరుద్దీన్ను, షేక్పేట్ మండల కార్యాలయానికి,హైదరాబాద్ ఈ.ఓ. నుంచి డిప్యూటేషన్మీద హైదరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న సింగం రావు స్వాతిని,ఆసిఫ్నగర్ మండల కార్యాలయానికి,హైదరాబాద్ (జిహెచ్ఎంసి)ఎస్.డి.సి.ఎల్.ఎ.లో పనిచేస్తున్న ఎం.రాజేందర్కుమార్ను,బండ్లగూడ మండల కార్యాలయానికి బదిలీ చేసినట్లు హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

## జియాగూడలోని మహంకాళి అమ్మవారు భక్తులకు శాకాంబరి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః జియాగూడ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆదివారం, సోమవారాల్లో ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ఆధ్వర్యలో బోనాల పండుగ ,తొట్టెల, ఫలహార బండ్ల ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి తొట్టెలను భారీ ఊరేగింపుతో, పురవీధులగుండా బల్దియా కాలనీలోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయంవద్ద తొట్టెలను ప్రతిష్టించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర బస్తీలనుంచి మహిళలు,వద్దులు,పిల్లలు సామూహికంగావచ్చి, అమ్మవారికి సాక,నైవేధ్యం ,బోనాలను సమర్పించారు. అంతేగాక వివిధ బస్తీలనుంచి పలు సంఘాలవారు అమ్మవారి తొట్టెలను భారీ ఊరేగింపుగా వచ్చి,అమ్మవారి ఆలయంలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ప్రత్యేకంగా పోతరాజులను, తొట్టెల నిర్వాహకులను ఘనంగా సత్కరించారు.

## నాంపల్లిలోని శ్రీ ఏడుగుళ్ళ పోచమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా నాంపల్లిలోని శ్రీ ఏడుగుడుల నల్ల పోచమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో కొలువైన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, అమ్మవారికి సాక,బోనం,నైవేధ్యం సమర్పించి ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారి దేవాలయానికి కేంద్ర మంత్రి జి. కిషన్రెడ్డి,ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్రావు తదితరులు విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించగా, ఆలయ కమిటీ తరపున బి.ఆర్.ఎస్. నాంపల్లి ఇన్ఛార్జ్ సిహెచ్. ఆనంద్కుమార్గౌడ్ ప్రత్యేకంగా ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా సిహెచ్. ఆనంద్కుమార్ బృందం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు ప్రదీప్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగ వంశీయుల ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు



లాల్దర్వాజా సింహవాహిని బోనాల జాతర సందర్భంగా శనివారం రాత్ర శ్రీరంగ వంశీయుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. లాల్దర్వాజా చౌరస్తా నుంచి బయలు దేరి, భక్తుల ఆట పాటలు, పూజలతో సింహవాహిని ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి తొట్టెలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగ వంశానికి చెందిన అమర్నాథ్గౌడ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా తమ వంశీయులు అమ్మవారికి తొట్టెలు సమర్పిస్తూ వస్తున్నారని చెప్పారు. శ్రీరంగ ప్రభాకర్గౌడ్, రఘువీర్, ఆనంద్, మురళి, రణధీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. **సోమాజిగూడ/మేజర్ న్యూస్**

## అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆషాడ బోనాల జాతర సందర్భంగా చిలకలగూడా కట్టమైసమ్మ ను దర్శించుకున్న స్థానికుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. ప్రముఖ పారిశ్రామికవేత్త నాగులూరి సాయిబాబా. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కృష్ణ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## మాలలపై దాడులు పెరుగుతున్నాయి. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య




హైదరాబాద్ /మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యా ప్తంగా ధళితులు,మాలలపై రోజు రోజుకు దాడులు, వేధింపులు హత్యలు మితిఈరుతున్నాసని, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కేంద్ర కార్యక్రమంలో ఆయ న మాటడుతూ రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ న గర్ మండలం కమ్మదనం గ్రామానికి చెందిన చించేటి శివకుమార్ పై అగ్ర వర్ణాలు దాడి చేసి గాయపరిచిన సంఘటన విషయమై మాల మాహనాడు జాతీయ అధ్యక్షుడు మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య భాదిత గ్రామాన్ని పర్యటించి బాధితులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు అదేవిధంగా షాద్నగర్ పోలీస్ స్టేషన్ లో పోలీసు అధికారులను కలిసి గాయపరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం తోపాటు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది దళితుడు మాల కులానికి చెందిన శివ పై బీసీ వర్గాలు దాడి చేసి కులం పేరుతో దూషించి బోనాల పండుగ సందర్భంగా దళితులు పాల్గొనడం ఓర్వలేక కులవృక్ష చూపి తక్కువ కులం వాడని దాడి చేయడం జరిగింది కట్టెల తోటి నెత్తి పగలగొట్టి శరీరంపై గాయపరచడం వలన ఆరేడు కుట్లు పడ్డాయి ఈ సంఘటనని చెన్నయ్య తీవ్రంగా ఖండించారు రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్నాయని ఈ సంఘటనలు పునరావృాఎతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తెలుసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల ప్రజాసంఘాలు జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోపోజు రమేష్, మాల మహానాడు షాద్నగర్ జిల్లా అధ్యక్షుడు మహేష్,షాద్నగర్ మాల మహా నాడు నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్,షాద్నగర్ మాల మహానాడు ఉపాధ్య క్షుడు సుంకం నరసింహ,విద్యార్థి విభాగం అధ్యక్షుడు మల్లేష్,ఫరూక్నగర్ మాల మహానాడు మండల అధ్యక్షుడు శేఖర్,మరియు మాల మహానాడు నాయకులు శివ,రాఘవేంద్ర,రాజు,శ్రీకాంత్, అనిల్, శరత్,అంజి, చిన్నయ్య,శ్రీకాంత్,రాజేష్,శేఖర్,అంజి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 30న వలిగొండలో సీపీఎం జిల్లా విస్తృత సమావేశం



గుండాల మేజర్ న్యూస్ః జులై 30న వలిగొండలో జరిగే సీపీఎం జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. సోమవారం గుండాల మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసి విలేఖరులతో మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు హాజరవుతారు. మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీల అమలుకై భవిష్యత్ పోరాట కార్యచరణ ప్రణాళికతో పాటు పార్టీ నిర్మాణం, విస్తరణపై చర్చిస్తారు. కావున ఈ సమావేశానికి కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఆయన వెంట మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ, యండి ఖలీల్, బత్తిని భిక్షం ఉన్నారు.

# లక్షన్నర లోపువారికి ఈ నెల 30న రెండవ విడత రుణమాఫీ



రైతు పంట రుణమాఫీలో భాగంగా రెండవ విడత రుణమాఫీ కార్యక్రమాన్ని ఈ నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర శాసనసభ నుండి ప్రారంభించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా లక్ష 50వేల రూపాయలలోపు బ్యాంకు ఋణాలున్న రైతులకు రుణమాఫీ అవుతుందని తె లిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అందరూ మంత్రుల్లు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎంఎల్ఎలు తదితరులు హాజరవుతారని తెలిపారు. అదే సమయంలో నల్గొండ జిల్లాలో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 12 గంటలకు రెండవ విడుత రుణమాఫీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి బ్యాంకర్లు, ఎంపికి చేసిన రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు.

### సిపిఎమ్ సీనియర్ నాయకులు

# గుండ్లపల్లి నాగేశ్వరావు మృతి పార్టీకి తీరని లోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి నాగార్జున రెడ్డి

నడిగూడేం, మేజర్‌న్యూస్ : సిపిఎమ్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి నాగేశ్వరావు మృతి పార్టీకి తీరని లోటు అనిసిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఆనారోగ్యంతో మృతి చెందిన నాగేశ్వరావు మృత దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.నాగేశ్వరావు పార్టీ బళోపేతానికి చేసిన కృషిని స్మరించారు.నాగేస్వరావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.నాగేశ్వరావు ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,నాయకులు సైదా,సీతారామి రెడ్డి, శేఖర్ రెడ్డి ఉన్నారు.



# పాస్టర్స్ ఫెలోషిప్ మండల కమిటీ ఎన్నిక



నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ని ఎన్నుకున్నట్లు కోర్ కమిటీ సభ్యులు లూకా కుమార్ తెలిపారు.స్థానిక ఏసుక్రీస్తు ఆశీర్వాద ప్రార్ధనా మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షునిగా కాసాని ఏసు రత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాల సుబ్రమణ్యం, జయరాజ్, జనరల్ సెక్రటరీగా రాజ్ కుమార్,ఉపాధ్యక్షునిగా జన రత్నం, ట్రెజరర్‌గా కాసాని గోపినాథ్, కార్యవర్గ సభ్యులుగా జాన్‌మార్క్, జాబేజు,జాన్ వెస్లీ సుధాకర్‌లను ఏన్నుకున్నారు.ఈకార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు జిఆర్ అబ్రహం, ప్రభుదాస్,సుందర్ రావు,శ్రీనివాస్ గౌడ్, నెహెన్యా, రాజేష్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

### బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పచ్చిపాల వేణు యాదవ్

మునగాల,మేజర్‌న్యూస్:కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పచ్చిపాల వేణు యాదవ్ అన్నారు.సోమవారం మండలం లోని రేపాల లో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన బత్తుల వీరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వీరయ్య కుమారుడు మాజీ ఎంపిటీసీ బత్తుల శ్రీనివాస యాదవ్ ను పర్మార్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.ఈకార్యక్రమం లో బీసీ విద్యార్ధి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాలరామకృష్ణ యాదవ్,రేపాల దేవాలయ కమిటీ మాజీ ఛైర్మన్ పందిరి పుల్లా రెడ్డి,బీసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్,శశిధర్ రెడ్డి యువ సేన నాయకులురావి రవి,ఆలిబాబు,లింగయ్య గౌడ్,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక ఎర్రజెండా..

### సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

అనంత గిరి, మేజర్‌న్యూస్ : పేదల పక్షాన వారి సమస్యలు పరి ష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా పార్టీ అని సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంక టేశ్వర్లు అన్నారు. సోమవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై పాల్గొని మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను పన్నుల పేరుతో దోచుకు తింటున్నాయని, రైతులను శ్రామిక వర్గాలను అణిచివేతకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు కమ్యూనిస్టులం ఎప్పుడు సిద్దంగా ఉంటామన్నారు. ఎర్రజెండా చరిత్ర ప్రజలకు తెలుసునని పేద వర్గాలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర సిపిఐ సొంతమన్నారు పేదలకు పోరంబోకు ప్రభుత్వ భూమిని పంపిణీ, పక్కా ఇండ్లు,ఇళ్లస్థలాలు,రైతులకు రుణమాఫీ,పంటలకు గిట్టుబాటు ధర, నిరుద్యోగంపై పోరాడుతోందన్నారు. కమ్యూనిస్టుల పోరాటం వల్లే ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు దక్కాయన్నారు. తెలంగాణలో సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ గెలిచిందన్నారు.”ఆరు గ్యారెంటీ” లలో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ తీసుకొచ్చిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు గ్రామ సభల్లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.ప్రజలు సమస్యలు ఉన్నప్పుడు కమ్యూనిస్టులు కనిపిస్తారని,ప్రలోభాలతో ఓట్లు ఇతర పార్టీలకు వేస్తారని, కమ్యూనిస్టులను గెలిపిస్తేనే, ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. సిపిఐ పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో... జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తినేని హనుమంతరావు, మేకల శ్రీనివాసరావు, అనంగిరి, మెగలాయి కోట, బొజ్జగూడెం తండా, శాంతి నగర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# మండల పాస్టర్స్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

### మండల అధ్యక్షుడిగా రాము జెకర్యా



అనంత గిరి, మేజర్‌న్యూస్ : మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీల ఎన్నికను కోదాడ నియెజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జె సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ కె. శ్రావణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో మండల పరిధిలోని త్రిపురవరం సోమవారం నూతన కమిటీ ఎన్నికలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో తొలుత నియెజకవర్గ అధక్షుడు బిషప్ డాక్టర్ జె సుదర్శంగా బైబిల్ లోని సందేశం అందించగా, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. జోసెఫ్ ఎన్నికను నిర్వహించారు. ఎన్నిక అనంతగిరి రెవ డాక్టర్ కె శ్రావణ్ కుమార్ ఎన్నికైన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. అనంతగిరి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా ఎం. రాము జెకర్యా, ప్రధాన కార్యదర్శిగా పి.ఏసురాజు, ట్రెజరరీగా వి.సత్యం, ఉపాధ్యక్షులుగా సత్యంబాబు, జాయింట్ సెక్రటరీగా ఆదాము, గౌరవ అద్యక్షులుగా యు. బాబురావు, ఎగ్జిక్యూటిప్ మెంబెర్లుగా దెబోరా భాగ్యనాద్ యెసుపాదం, స్టీపెన్ పాల్ కోఆర్డినేటర్ గా జాన్ వెస్లీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ వారికి జాతీయ క్రైస్తన నాయకులు ఏ.జె. సామ్యూల్, జిల్లా నియెజకవర్గ క్రైస్యప నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియెజకవర్గ ట్రెజరర్ పరంజ్యోతి కోర్ కమిటీ సభ్యులు ఆర్. జె .జె. సామ్యూల్ సన్, కోర్ సభ్యులు ఆర్. ప్రకాష్, మునగాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు సిహెచ్. ఆదాము, మెతే మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఎల్.లాజర్, కోదాడ పట్టణ అధ్యక్షుడు పి,పాల్ చారి, కోదాడ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షడు షేక్ కొర్నేలిబాబు, నడిగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షలు కె.రామారావు, యెసేపు శ్రీనివాసరావు, హానోక్, ఇ.ఉదయ్, బి. ఉదయ్ కుమార్, రవితేజ, జోసెఫ్ రాజు, ప్రసాద్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనవుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది– అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి–కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి – కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృాఎద్దుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృాహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హౌం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీపుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది.

సూర్య



# లక్షలు పెట్టు సర్పంచ్ పదవి కొట్టు...

- మోగనున్న స్థానిక సంస్థల ఎన్నికల టంకా
- మూలకు పడుతున్న ఏకగ్రీవ ఎన్నిక
- పునరాయానం రైట్ టు రీకాల్ అమలయేనా...?
- ఆశావహుల్లో మొదలైన అంతర్మధనం






మర్రిగూడ మేజర్ న్యూస్ః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన నేపథ్యంలో ఆగస్టు మొదటి వారంలో ఓటర్ జాబితాపై డాటా ఎంట్రీ ఆపరేటర్లకు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో శిక్షణ ఇస్తున్నట్లు తాజా సమాచారం. ఇది పూర్తయితే సెప్టెంబరు లేదా అక్టోబర్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్‌నే కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. దీంతో మండలంలో సర్పంచ్ ఆశావహుల్లో తీవ్ర అంతర్మదనం మొదలైందనే చెప్పాలి. ప్రస్తుతం నడుస్తున్న నయా ట్రెండ్ లక్షలు పెట్టు సర్పంచ్ పదవి కొట్టు అనే దిశగా సర్పంచ్ అశావహులు ముందుకెళ్తున్నారు. నిజంగా గ్రామపంచాయతీలు ఆ దిశగా అభివృద్ధి చెందుతున్నాయా అంటే పొరపాటేనని అంటున్నారు మేధావి వర్గం. లక్షల ఖర్చు చేసిన సర్పంచ్ దాని రెట్టింపు సంపాదాన పైనే ఫోకస్ ఉంటుంది కానీ గ్రామ అభివృద్ధి మీద ఉండదని మేధావి వర్గం సూచిస్తుంది. నిజంగా గ్రామ అభివృద్ధి జరగాలంటే ఏకగ్రీవ ఎన్నికలపై ప్రజలు దృష్టి సారిస్తే మంచి ఫలితాలు చూడొచ్చని మేధావి వర్గం అభిప్రాయ పడుతుంది. గ్రామ సర్పంచిగా ఎన్నుకోబడ్డ వ్యక్తి అవినీతి అక్రమాలకు పాల్పడితే చేసేదేమి లేక ప్రజలు నోరు మూసుకోవాల్సిందేనా అన్న ప్రశ్నలకు పునరాయాణం రైటు టు రీకాల్ సరైన సమాధానం. భారతదేశంలో పునరాయానికి నాంది పలకాల్సిన సమయం ఆసన్నమైందని మేధావి వర్గం సూచిస్తుంది. ఎందుకంటే తప్పు చేసిన సర్పంచ్ ని గద్దె దింపే అధికారం ప్రజలకే ఉంటుంది. గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన వ్యక్తి ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలో మారితే లక్షలు అడ్డంగా దోచుకొని ప్రజలకు జవాబు దారితనం లేకుండా కోట్లకు పడగలెత్తుతున్న పరిస్థితి నెలకొంది. అలాంటి అవినీతి ముసుగులో ఉన్న వారిని సర్పంచిగా గెలిపిస్తే గ్రామాభివృద్ధి కుంటు పడుతుందని చదువుకున్న యువ అభిప్రాయపడుతోంది.

# స్వర్ణగిరీషునికి ఘనంగా కళ్యాణోత్సవం



భువనగిరి మేజర్‌న్యూస్ఃఉదయం 5 గంటలకు స్వర్ణగిరలోని శ్రీ వెంకటేశ్వర స్వామికి వేద పండితులు సుప్రభాత సేవను నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతర శ్రీ మహలక్ష్మి అమ్మ వారు కొలువై ఉన్న గోపృష్ట దర్శనంను భక్తులు చేసుకున్నారు. అనంతరం 6 గంటలకు స్వామి వారికి సువర్ణ బిందెతో తీర్థ కార్యక్రమాన్ని అర్చకులు వేద మంత్రాలతో నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వ స్వామి వారికి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. సహస్రనామార్చన అనంతరం సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. శ్రీ నద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యానమహోత్సవాన్ని ఉదయం 10ః30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీవారి వైభవోత్సవ మండపము నందు ఆర్చకస్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తు భక్తులందరు గోవింద నామాలను పటిస్తు మేళతాలమృదంగ మంగళవాయిద్యాల మధ్య వేదమంత్రోచ్చా రణలతో స్వర్ణగిరీషునికి తిరువిధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. ఉత్సవ సేవ అనంతరం స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవ నాద నీరాజన ఉత్సవం నిర్వహించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కోదాడ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన ఆత్కూరి హనుమంత రావు ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన దశదినకర్మ కార్యక్రమాలకు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు కాసాని వెంకటేశ్వర్లు సోమవారం 10వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ప్రతిఒక్కరు తమకు ఉన్నదానిలో కొంత మేర సేవకార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరు శ్రీనివాసరావు, పెద్దారపు సైదులు, తెల్లగోర్లకొండ, వెలుట్ల వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

# పారంపర్య వైద్య మహా సంఘం శిక్షణ శిబిరానికి అనూహ్య స్పందన

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఫారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన శిక్షణ శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. సుమారు 250 మంది వైద్యులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుంచి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పల్లె సృజన అధినేత పోగుల గణేష్ మాట్లాడారు. మరియు రిటైర్డ్ ఆయుర్వేదిక్ ఆఫీసర్ జకోటియా కూడా ఉపన్యాసం చేశారు. పూర్వం నుంచి అనేక ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆయుర్వేద వైద్యులు సంప్రదాయ వైద్యులు తమ వైద్య సేవలను ఎంతో మానవతా విలువలతో అరుదైన వనమూలికలతో వైద్యం చేస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారు. అంతేకాకుండా జీవ వైవిధ్యాన్ని కాపాడే మూలికలని వినియోగిస్తూ వాటిని పెంచుతూ రక్షించుతూ ప్రకృతి కూడా పరంపర వైద్యులు ఎంతో మేలు చేస్తున్నట్టు ముఖ్య అతిథులు ప్రత్యేకంగా పేర్కొన్నారు ఇంకా ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యుల్ని గుర్తించాలని వారిపై అధికారులు దాడులు ఆపివేయాలని పారంపర్య వైద్య సంఘం తరఫున అధ్యక్షులు యాత్రి మహా రుషి, కార్యదర్శి నరసయ్య గార, గౌరవ అద్యక్షులు సజ్జన రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సింహాచలం లక్ష్మణ స్వామి పత్రికాముఖంగా ప్రభుత్వానికి విన్నవించారు. ఈ శిబిరంలో దాదాపు 350 మొక్కలకు పైగా ఫ్లెక్సీ ద్వారా ఇంకా లైవ్ మొక్కలని కూడా ప్రదర్శించారు వాటి ఔషధ విలువలను ప్రత్యేకంగా వచ్చిన వైద్యులందరికీ ఎంతో శ్రద్ధగా వివరించారు అంతరించిపోతున్న అరుదైన వనమూలికలను పరిరక్షించాలని 105 మొక్కల ఫ్లెక్సీని ప్రదర్శించిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు శ్రీ సింహాచలం లక్ష్మణ్ స్వామి




మీడియాకు తెలిపారు వెయ్యి మోక్కలకు పైగా ఒక ఆల్బమ్ రూపొందించి మొక్కలు గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టా మని చెప్పారు. మూడు రోజుల శిక్షణ శిబిరంలో మొదటి రోజు అద్భుతంగా కొనసాగుతోంది. అంతా ఉత్సాహంగా అనేక ప్రాంతాల నుంచి వచ్చిన ఆయుర్వేద వైద్యులు తమ అనుభవాలను పంచుకుంటూ ఇతర వైద్యులు చెప్పిన అనుభవాన్ని నేర్చుకుంటూ ఎంతో ఉత్సాహంగా కనిపించారు తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి పరంపర్య వైద్య మహాసంగాన్ని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో జరగడం ఆనందంగా ఉంది అని వచ్చిన వైద్యులంతా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం ఇంకా రెండు రోజులు ఇంతకన్నా రెట్టింపు ఉత్సాహంతో జరపనున్నట్లు నిర్వాహకులు చెప్పారు.

# హెూమ్ సొల్యూషన్ షాప్‌ను ప్రారంభం చేసిన మున్సిపల్ ఛైర్మన్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించి వారి మన్ననలు పొందాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి నిర్వాహకులకు సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో టీవీఎస్ షోరూం ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన ఇషాన్ ఎంటర్‌ప్రైజెస్ తాజా హెూమ్ సొల్యూషన్స్ ను కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, 25 వ వార్డు స్థానిక కౌన్సిలర్ జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులో ఇలాంటి షాపును ప్రారంభించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎండీ.ఇమ్రాన్ ఖాన్, ఎండీ ఇలియాస్ ఖాన్, ఎస్.కె.సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్‌గా ఎండి.మజాహార్



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా కన్వీనర్ గా కోదాడ పట్టణానికి చెందిన ఎండి. మజాహార్ నియామకం అయ్యారు. సోమవారం ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మజాహార్‌ను నియమిస్తూ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా మజాహార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, మహిళ విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఫోరం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.